GLOBAL TELUGU CHRISTIAN MINISTRIES

# NEWS LETTER

For Private Circulation only

July - August 2014

ప్రపంచ వ్యాప్తంగా విస్తరించియున్న డియర్ తెలుగు క్రైస్తవ మిత్రులారా,

పరిశుద్ధుడైన యేసుక్రీస్తు నామంలో మీకు శుభాలు. మీరంతా క్షేమమేననీ, మీ పిల్లలు నూతన విద్యా సంవత్సరంలో కోరుకొన్న విద్యాలయాల్లో అడ్మిషన్ సంపాదించుకొన్నారని భావిస్తున్నాం. పాస్ అయిన, ఉన్నతమైన స్కోరింగ్ సంపాదించిన మీ పిల్లలకు జి.టి.సి.ఎం. అభినందనలు తెలుపుతోంది. కఠినమైన వేసవి తర్వాత చల్లని గాలులు, వర్షాలు మన మేను పులకింపజేస్తున్నాయి. దేవునికి స్తోత్రాలు. గతంలో మీరు చూసిన న్యూస్ లెటర్స్‌కు ఈ న్యూస్ లెటర్ కి తేడా గమనించి వుంటారు. మీకోసం కొత్త తరహాలో ముస్తాబైన యీ పత్రిక మరింత న్యూస్ కవరేజ్ మీకందించాలని, మీరు చదవాలని పించేదిగా ఉండాలని మా ఆశ.

జి.టి.సి.ఎం. టిసిఎఫ్-ఎన్జే (తెలుగు క్రిస్టియన్ ఫెలోషిప్-న్యూ జెర్సీ) సంయుక్తంగా నిర్వహించిన డబ్ల్యుటిసియస్ -ఎన్జే 2014 (వర్ల్డ్ తెలుగు క్రిస్టియన్ సమిట్-న్యూ జెర్సీ) & టిసిఎఫ్-ఎన్జే 35 వ వార్షికోత్సవం ఈస్ట్ హేనోవర్, న్యూజెర్సీ లో రమద ఇన్ హోటల్లో జూలై 3 నుండి 6 వరకు కన్నుల పండుగగా, ఆత్మలకు దీవేనకరంగా ప్రభువుకు మహిమకరంగా కడు వేడుకగా జరిగింది. సుమారు 400 మంది తెలుగు క్రైస్తవులు పాల్గొన్నారు. కొద్దిమంది తెల్లవారు కూడా పాల్గొవడం టిసిఎఫ్-ఎన్జే ప్రతి సంవత్సరం జరిపే వార్షికోత్సవాలకు అమెరికాలో ఎంత ప్రాచుర్యం వుందో అర్ధమౌతోంది. ఈ వేడుకల్లో టిసిఎఫ్-ఎన్జే తరుపున  సువార్తికులు దీవెనయ్య గారు, జిటిసిఎం తరుపున రెవ. డా. లివింగ్స్టన్ గద్దె,  రెవ. డా.బి.సిపాల్, రెవ. సుధాకర్ మొండితోక, రెవ. సాల్మన్ రాజు,బ్రదర్ జాన్ క్రిస్టఫర్, శ్రీమతి శాంతి సుధాకర్, శ్రీమతి సత్యకాళంగి, రెవ డా. జోసఫ్ సుప్పోగు, నేను (రూఫస్) ప్రసంగించాము ప్రసంగామ్శాలు:

1. Let us rise up and build Godly leadership
2. Let us rise up and build Healthy churches & denominations,
3. Let us rise up and build Godly Families
4. Let us rise up and build Healthy relationships
5. Let us rise up and build Unity & cooperation
6. Let us rise up and build Godly youth
7. Let us rise up and build Godly women
8. Let us rise up and build Godly men
9. Let us rise up and build Sound Biblical worldview
10. Let us rise up and build Solid Bible Training Institutions
11. Let us rise up and build passion for souls, our commitment to missions
12. Let us rise up and build Our professionals as missionaries in the workplace
13. Let us rise up and build Our resources for God's work
14. Let us rise up and build Our compassion for the needy people
15. Let us rise up and build A godly legacy for the posterty.

ఈ కార్యక్రమ సారధులు డా. డేవిడ్ చిగురుపాటి, రెవ. డా. జోసఫ్ పాతూరి గార్లు.

స్తుతి ఆరాధన అద్భుతంగా వుంది. రమదాన్ హోటల్ తెలుగు క్రైస్తవులతో కళ కళ లాడింది. ఇండియా, న్యూజిలాండ్, గల్ఫ్, అమెరికాల నుండి సహోదరీ సహోదరులు కుటుంబాలతో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో జి.టి.సి.ఎం. సంస్థాపకులైన రెవ. డా. లివింగ్స్టన్ గార్ని, పోషకులైన డా. డేవిడ్ చిగురుపాటి, రెవ.డా. జోసఫ్ పాతూరి గార్లను జి.టి.సి.ఎం మేమెంటోలతోను,  దుశ్శాలువ తోనూ సత్కరించి అభిమానాన్ని తెలయజేసింది. మరి విశేషంగా రెవ. డా. జోసఫ్ పాతూరి గారికి లభించిన అరుదైన గౌరవం -2013 అక్టోబర్ 2న వారు నివసిస్తోన్న ఒహాయ్యో రాష్ట్రం సెనేట్ జోసఫ్  గారి ప్రార్ధనతో ప్రారంభం కావడం, అలానే ఈ సంవత్సరం జూన్ మాసం 17వ తేదీ నుండి

23 వ తేదీ వరకు ఆ రాష్ట్ర ప్రభుత్వం **జోసఫ్ పాతూరి వీక్** గా ప్రకటించడం పురస్కరించుకొని గౌరవించడం జరిగింది. తెలుగు వారు అమెరికా రాజకీయ రంగంలో రాణించడం మనకు తెలుసు. ఒక తెలుగు క్రైస్తవుని ప్రభువు అమెరికాలో ఈ విధంగా హెచ్చించడం ఇదే ప్రథమం. జి.టి.సి.ఎం. నాయకత్వానికి ఈ పురస్కారం లభించడం ఈ పరిచర్యకే గర్వకారణం. ప్రభువు తన దాసుని మరింత హెచ్చించు గాక.

రెవ. డా. లివింగ్‌స్టన్ గద్దె గారు అమెరికా ప్రయాణానికి ముందు చాలా అస్వస్థతకు గురియైనప్పటికీ ప్రభువు బలపర్చినందుకు ఆయనకు వందనాలు.






కార్యక్రమానంతరం 7వ తేదీ గ్రేట్ మన్హాటన్ బోట్ రైడ్ ఏర్పాటు చేసారు. మంగళవారం వాషింగ్టన్ డి.సి. విజిట్ కూడా ఏర్పాటు చేసారు. విదేశాల నుండి వచ్చి వారికి ఇది ఎంతో వినోద దాయకంగాను ఆసక్తికరంగానూ వుంది. ఈ కార్యక్రమమానికి సంబంధించి కొన్ని చాయా చిత్రాలు :











ఈ కార్యక్రమంలో అనేకులకు వారి మినిస్ట్రీస్ పరిచయం చేసుకోవడానికి అవకాశం లభించింది.

ఈకార్యక్రమం తర్వాత లాస్ ఎంజెలీస్ లో రెవ. నున్న సుదర్శనం గారి ఆధ్వర్యంలో జూలై 11 నుండి 13 వరకు జరిగిన సౌత్ కాలిఫోర్నియా తెలుగు క్రిస్టియన్ ఫెలోషిప్ వార్షిక సమావేశాల్లో నేను కూడా పాల్గొని జిటిసిఎంను పరిచయం చేయడానికి ప్రభువు కృపనిచ్చాడు. ఈ సమావేశాలకు అనేక ప్రాంతాలనుండి తెలుగు క్రైస్తవులు తరలివచ్చారు. ప్రభువు మహిమ పొందారని నా విశ్వాసం. తిరిగి 15 జూలై తెల్లవారు సమయంలో నేను న్యూయార్క్ చేరుకొన్నాను. 5 వతేదీ సాయంత్రం జిటిసిఎం బోర్డ్ మీటింగ్ న్యూజెర్సీలో జరిగింది. కొన్ని మంచి నిర్ణయాలు తీసుకోగలిగాం. పంచవర్షప్రణాళిక తయారుచేయగలిగాం. తిరిగి 16 తేదీ న్యూయార్క్ టైం రాత్రి 9 గంటలకు బోర్డ్ మీటింగ్ టెలీకాన్ఫరెన్స్ ద్వారా జరిగింది. మరికొన్ని అంశాలు చర్చించగలిగాం. ఈ బోర్డ్ మీటింగ్స్ లో చర్చించిన ప్రధానాంశం జిటిసిఎం సభ్యులకు శుభవార్త కాగలదని నా భావన.

## శుభవార్త

జిటిసిఎం జరిపే డబ్ల్యుటిసిఎస్ (వర్ల్డ్ తెలుగు క్రిస్టియన్ సమిట్) దేవుని చిత్తమైతే 2015 లో జెరూసలెం లో జరపాలని నిర్ణయించాం. అనేకమంది తెలుగు క్రైస్తవులు ఈ సదవకాశం వినియోగించుకొంటారని మా ఆశ. మన ప్రియుడైన యేసు మానవునిగా సంచరించి అనేక కూటాలు జరిపిన నగరంలో, ప్రభువు తిరిగి వచ్చునపుడు తన రాజధానిగా చేసుకొని వెయ్యేళ్ళు పరిపాలన సాగించే నగరంలో ఈ చారిత్రిక సమావేశం జరపాలని మా కాంక్ష. మీ ప్రార్ధనా, సహవాస సహకారం కొరకు ఎదురుచూస్తున్నాం. తేదీలు, కార్యక్రమం విపులంగా తెలియజేయడానికి ప్రయత్నిస్తున్నాం. ఈ కార్యక్రమంలో మన కాన్ఫరెన్స్‌తో పాటు హోలీ లేండ్ టూర్ కూడా ఉంటుందని మీకు తెలియజేయడానికి సంతోషిస్తోన్నాం.

## సెమినార్ రిపోర్ట్

దేవుని మహా కృపనుబట్టి 2014 జూలై 29వ తేది ఆదిలాబాద్‌లోని మోరియా హార్వెస్ట్ చర్చినందు సెమినార్ నిర్వహించడం జరిగింది. జి.టి.సి.యం. మరియు విజువల్ వర్ల్డ్ మీడియా, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆదిలాబాద్ క్రిస్టియన్ అసోసియేషన్ వారి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వివిధ సంఘాల నుండి 55 మంది క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు. ఈ సెమినార్స్‌కు రిసోర్స్ పర్సన్స్‌గా రెవ. జాన్‌వెస్లీ పాల్, నిజామాబాద్, మరియు సహో. జాన్ క్రిస్టఫర్, హైదరాబాద్ గార్లు పాల్గొని ఆరోగ్యవంతమైన సంఘం మరియు ప్రస్తుతం సంఘం ఎదుర్కొంటున్న సవాళ్ళను గురించి వివరించడం జరిగింది. జి.టి.సి.యం.















యొక్క దర్శనం, పరిచర్య వివరాలను తెలియజేయడం, బ్రోచర్లు అందించటం జరిగింది. ఆదిలాబాద్ క్రిస్టియన్ అసోసియేషన్ వ్యవస్థాపకులలో ఒకరైన డా॥ సుందరయ్యగారు ఎ.సి.ఎ. ఉద్దేశాలు, ఆశయాలను వివరించారు. ఈ కార్యక్రమానికి స్థానిక నాయకుల నుండి మంచి స్పందన లభించడమే కాక, తరచు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. స్థానికంగా జరుగుతున్న సంఘ పరిచర్యల కొరకు, ఎ.సి.ఎ నాయకుల కొరకు ప్రార్ధించండి.

## ప్రార్ధనాంశాలు

1. 2015 లో జరిగే జిటిసియం వారి వర్ల్డ్ తెలుగు క్రిస్టియన్ సమిట్ కొరకు.
2. 2014 సెప్టెంబర్ 10, 11 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేటలలో జరగనున్న సెమినార్స్ కొరకు.
3. జి.టి.సి.ఎమ్. వ్యవస్థాపకులు రెవ.డా. లివింగ్‌స్టన్ గద్దె గారి ఆరోగ్యం కొరకూ, డా. డేవిడ్ చిగురుపాటి, రెవ. డా. జోసఫ్ పాతూరి గార్ల కొరకూ, ట్రస్టీల కొరకూ, ఆఫీసు సిబ్బంది కొరకూ ప్రార్ధించండి.
4. ఈ సంవత్సరంలో అనేక ప్రయాణాలు చేయవలసిన నా కొరకూ ప్రార్ధించండి.

# జి.టి.సి.యం. ద్వారా లభ్యమగుచున్న పుస్తకాలు




## ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు
## కవుల చరిత్ర, కీర్తనల సందేశము

**పురుషోత్తము చౌదరి నుండి ఆచార్య ఏ.బి. మాసిలామణి వరకు**
**(29 మంది కవుల చరిత్ర)**

రచన : రెవ. డా. దాస్ బాబు

ఆంధ్ర క్రైస్తవ పాఠక లోకానికి అపూర్వ కానుక

జి.టి.సి.యం. ప్రచురణ

320 పేజీలు - పేపర్ బ్యాక్

విడిప్రతి రూ. 125.00

బుక్ షాప్ డిస్కౌంట్ 30% (50 పుస్తకాలు, ఆపైన)

ఇండివిద్యువల్స్ డిస్కౌంట్ 15% (10 పుస్తకాలు, ఆపైన)




పేజీలు : 120 ముఖ వెల : రూ. 40.00,
జి.టి.సి.యం. మీకు అందజేస్తోన్న వెల విడిప్రతి
రూ. 30.00 బల్క్ఆర్డర్ (పది ఆపైన) రూ. 25.00




పేజీలు: 1550
పుస్తక వెల 275.00 (విడి ప్రతి)
బల్క్ఆర్డర్ రూ. 225.00 (పది ఆపైన)

వచ్చే నెలలో మరోమారు కలసికొనే వరకు ఒకరినిమిత్తం ఒకరం ప్రార్థించుకొందాం.
దేవుని కృప మీకు తోడైయుండి ఆశీర్వదించును గాక.

క్రీస్తులో మీ సహదాసుడు **ప్రియనాథ్ రూఫస్,** ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్
ఫోన్ : 0949408413, 09397904895 ఇమెయిల్ : rufus1410@gmail.com
**జి.టి.సి.ఎం. అడ్రస్** : 11-115, చాపరాల వారి వీధి, అశోక్ నగర్, విజయవాడ-520007. ఫోన్: 0866-2555687. మేనేజర్: 98660 83001